రేడియోలో 'ఆర్కెస్ట్రా రిథ్మ్‌బాండ్' అంటూ ప్రణయ సంగీతం ఆలాపిస్తున్నారు.

"వినూ! అన్న పిలుపు విని వినోద చటుక్కున లేచి రేడియోలో ట్యూన్ చేసింది. మధు ఉత్తరం ఆమె మీదికి విసిరి 'నస్పెం చేయనంటావో చెప్పు' అంది. వినోద గబగబా ఉత్తరం చదివేసి తెల్లబోతూ మధువంక కంగారుగా చూసింది.

'ఏమిటే మధూ ఇదంతా. ఏమన్నా పాడాపుడి చేశావా ఏం. ఆ తర్వాత తెలిసింది నాకు ఆ ఫిజిక్సు లెక్చరర్ భార్య మీ శేఖర్‌గారి పెదనాన్న కూతురని. నీకు చెబుదా మనుకుంటూనే ఏం కొంప మునిగిందిలే అనుకుంటూ గడిపేశా! ఏం జరిగిందే మధూ! అరె" .... ఆమె నోరు మాతబడింది.

మైధిలి కళ్లనుండి కన్నీటికాలువలు అంతు లేకుండా ప్రవహించుతున్నాయి.

"ఏం చేశావా? మీ అందరి మాటలు విని ఆవేశంతో తొందరపడి ...." ఇక చెప్పలేక రెండు చేతులతో మొహాన్ని కప్పుకుంది మధు. వినోద మొహం చిన్నబోయింది.

'ఎంతపని చేశావు మధూ! ఏదో పెద్ద గొడవ చేసేఉంటావు. ఇప్పటికయినా మించిపోయిందిలేదు. ఒక్కసారి అయన్ని కోరితే సరి. [illegible] తిరిగి నిన్ను వెదుక్కుంటూ వస్తాడు' అంది వినోద.

మైధిలి చటుక్కున లేచి కొంగుతో మొహాన్ని తుడుచుకొని గబగబా ఇంటికి వెళ్లిపోయింది.


ఉత్తరం పట్టుకొని ఆమెకూడా పరుగెత్తింది వినోద. గదిలో తలుపులు బిడాయించుకు బోర్లా పడుకున్న మైధిల్ని చూసేసరికి ఏం చేయాలో తోచలేదు, వినోదకు. మైధిలి ప్రశాంతకరమయిన మనస్సులో అసలు ఈ అలజడికి నాంది కలిగిం

(45-వ పేజీ చూడండి)



ప్రియ మిత్రమా
నీ భార్య
టినోపాల్
ఉపయోగించదా?

మీ భర్తయొక్క చొక్కాలవం గతి ఏమిటి? ఒక్కొకప్పుడు శుభ్రమైన గుడ్డలు కూడా ఎరువు ఛాయలో విర్లిప్తంగా వుంటాయి. తెలుపునూలు గుడ్డలను, రేయాన్ గుడ్డలను ఉతకడంతో సేసరికాదు అని మీరు గమనిస్తారు. ఉతకిన తరువాత టినోపాల్ పెట్టిన అది అద్భుతంగా ఎంత తెల్లంగా ఉంటాయో చూడండి! మీ చాకలి వానిని కూడా దీనినే ఉపయోగించమని చెప్పండి. జ్ఞాపకముంచుకోండి....ప్రతివారున్ను 'టినోపాల్'ని ఉపయోగించుచున్నారు.




Geigy

టినోపాల్ జె. ఆర్. గెయిగీ, ఎస్. ఎ. బసై, స్విట్జర్లెండ్ వారి రిజిస్టరుచేయబడిన ట్రేడు మార్కు.

కొంచెము టినోపాల్ తెల్లని దుస్తులను అన్నిటికన్న తెల్లగా చేయును

తయారుచేయువారి:
సుహృద్ గెయిగి లిమిటెడ్ వారి వాడి బరోడా

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు:
సుహృద్ గెయిగి ట్రేడింగ్ లిమిటెడ్
పి. ఒ. బాక్స్ నెం. 965, బొంబాయి 1

SISTA'S-SG. 139

